క్లుప్తంగా

కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

దండేపల్లి: మండల కేంద్రంలో మసీదు వాడకు వెళ్లే రోడ్డులో విద్యుత్ స్తంభం కొనవిరిగి ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యపై 'విరిగిన విద్యుత్ స్తంభం' అనే కథనం 'సాక్షి' దినపత్రికలో ఆగస్టు 26న ప్రచురితం అయ్యింది. విద్యుత్ అధికారులు స్పందించి విరిగిన స్తంభాన్ని తొలగించి, గురువారం దాని స్థానంలో కొత్త విద్యుత్ స్తంభం వేశారు.

బెల్లంపల్లి డీఎల్‌పీవోగా సతీశ్

బెల్లంపల్లి: బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీవో)గా కొమ్మెర సతీశ్ నియామకం అయ్యారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఇన్‌చార్జి డీఎల్‌పీవోగా సబ్దర్ అలీని ఆ బాధ్యతల నుంచి తప్పించి పెద్దపల్లి జిల్లా మంథని డీఎల్‌పీవోగా పని చేస్తున్న సతీశ్‌ను నియమించారు. అయితే వారం రోజుల వ్యవధిలో సతీష్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

విద్యార్థులకు సన్మానం



సన్మానిస్తున్న ఎస్సీడీడీ దుర్గాప్రసాద్

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఎస్సీ కళాశాలల బాలుర వసతిగృహంలో ఉంటూ మంచి ర్యాంకులు సాధించి కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందిన ఇద్దరు విద్యార్థులను గురువారం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి(డీడీ) సీహెచ్ దుర్గాప్రసాద్ సన్మానించారు. వసతిగృహం విద్యార్థి దుర్గం శంకర్ సీపీగేట్ రాష్ట్ర స్థాయి పరీక్షలో 21వ ర్యాంకును భౌతిక శాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో, ఆకుదారి రామ్ భూపాల్ కాకతీయ యూనివర్సిటీలో సాధించి అడ్మిషన్ పొందారు. విద్యార్థుల సమక్షంలో శంకర్, రామ్ గోపాల్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారి కుమారస్వామి పాల్గొన్నారు.

'420 హామీలతో మోసం'

చెన్నూర్: కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజారమేశ్ అన్నారు. 'అప్పుడే మంచిగా ఉండే' కార్యక్రమంలో భాగంగా గురువారం బీఆర్‌ఎస్ శ్రేణులు స్థానిక పద్మనగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాంలాల్‌గిల్డా, రెవెల్లి మహేశ్, శ్రీనివాస్, ఆరీఫ్, పెండ్యాల లక్ష్మణ్, నాయబ్‌లు పాల్గొన్నారు.

'న్యాయ సలహాల కోసం కృషి'

లక్సెట్టిపేట: పేదలకు న్యాయ సలహాలు అందించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అధికారి మాదం శెట్టి సురేందర్ అన్నారు. ఆవోపా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో మాట్లాడారు. అనంతరం ఆయనను రిటైర్డ్ ఉద్యోగులు గుండ రాజన్న, రామన్న, రవీందర్, గంగాధర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షుడు కొత్త కిరణ్‌కుమార్, నాయకులు చింతల శ్రీనివాస్, రాజమౌళి, సుదర్శన్, సత్యనారాయణ, ప్రభాకర్, అంజన్న, సురేష్ పాల్గొన్నారు.

'ఉపాధి' సిబ్బందికి సమీక్ష

వేమనపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కుమారస్వామి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్లానిటేషన్ పేమెంట్, హార్టికల్చర్, రై తుల ఎంపిక, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంది రమ్మ ఇళ్ల ప్రగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఏపీవో మహేశ్వర్‌రెడ్డి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నా రు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

పాతమంచిర్యాల: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, డ్రగ్స్‌ను నిషేధించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గురువారం ఏఐవైఎఫ్ నాయకులు ప్లకార్డుల ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి మహేష్, రామన్న, సంతోష్, నవీన్ పాల్గొన్నారు.

అటవీ అమరవీరులకు నివాళి

- శ్రద్ధాంజలి ఘటించిన అధికారులు



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న రేంజ్ అధికారి పూర్ణచందర్

బెల్లంపల్లి/చెన్నూర్/జన్నారం/జైపూర్: విధి నిర్వహణలో, అడవుల రక్షణలో అమరులైన వారికి అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి స్మరించుకున్నారు. జన్నారం అటవీ డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డీవో రామ్మోహన్, సిబ్బంది కలిసి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు. చెన్నూర్ ఫారెస్ట్ కార్యాలయంలో చెన్నూర్, నీల్వాయి రేంజ్ ఫారెస్ట్ అధికారులు ఘన నివాళులర్పించారు. బెల్లంపల్లి అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ రేంజ్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారి పూర్ణచందర్, ఇతర అటవీ సిబ్బంది అటవీ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జైపూర్‌లో గల నీలగిరి ప్లాంటేషన్లో జరిగిన కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ శ్రావణి, అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అడవుల రక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్మగ్లర్ల చేతిలో హతమైన అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. విధి నిర్వహణలో ప్రమాదకరంగా ఉన్నట్లు అనిపిస్తే ఇతర సిబ్బంది సహాయం తీసుకోవాలని, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విధి నిర్వహణలో జాగ్రత్తలు అవసరమన్నారు. కార్యక్రమాల్లో రేంజ్ అధికారి సుష్మారావు, చెన్నూర్‌లో చెన్నూర్, నీల్వాయి రేంజ్ ఫారెస్ట్ అధికారులు ఎం.సదానందం, ఎండీ హఫీజోద్దీన్, ఫారెస్ట్ అధికారులు ప్రభాకర్, ప్రమోద్‌కుమార్, లావణ్య, విజయలక్ష్మి, బెల్లంపల్లిలో డిప్యూటీ రేంజ్ అధికారులు గౌరీ శంకర్, ప్రవీణ్‌నాయక్, ఫారెస్టు బీట్ అధికారులు శంకర్‌రావు, యుగంధర్, కుమారస్వామి, గోపికృష్ణ, భాస్కర్, సీ.హెచ్.శ్రీధర్, వెంకటేష్, ఈ.శ్రీధర్, జైపూర్‌లో మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్‌కుమార్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జన్నారం ఎఫ్‌డీవో, సిబ్బంది



జైపూర్: నివాళులర్పిస్తున్న అధికారులు



చెన్నూర్: ఫారెస్ట్ కార్యాలయంలో...

విద్యాసంవత్సరంలో 'ఇన్వెస్టిచర్' ప్రధాన ఘట్టం

- కలెక్టర్ కుమార్‌దీపక్



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఒక ప్రధాన ఘట్టమని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో గురువారం ఇన్వెస్టిచర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్‌దీపక్ మాట్లాడుతూ.. నాయకత్వం, బాధ్యత గల అధికారమని, నిజాయతీ, పట్టుదల, సేవా దృక్పథం ద్వారా ప్రభావితం చేయగలరని తెలిపారు. నాయకత్వం అధికారం కోసం కాదని, విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో రాణిస్తూ జరిగే ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపారు. పాఠశాల ఎన్నికల్లో ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్లు కలెక్టర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయగా వారిని అభినందిస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టర్‌కు గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి.

వ్యాధులు ప్రబలకుండా చూడాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంఅండ్ హెచ్‌వో

దండేపల్లి: గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి అనిత సూచించారు. మండలంలోని పెద్దపేటలో గురువారం అనారోగ్యంతో ఐదేళ్ల బాలుడు మరణించాడు. దీంతో గ్రామాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయించి 72 మందికి వైద్యపరీక్షలు చేశారు. ఇంటింటా జ్వర సర్వే చేయించారు. తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి క్రాంతి కుమార్, ఎస్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

'పంటలను కాపాడడంలో ప్రభుత్వం విఫలం'



మాట్లాడుతున్న పైళ్ల ఆశయ్య

పాతమంచిర్యాల: రైతులకు యూరియా అందించి పంటలు కాపాడడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్లక్ష్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ప్రభుత్వం అడ్డగోలుగా మాట్లాడుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకరాకుండా చోద్యం చూస్తోందని అన్నారు. జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్మ పున్నం, బోడెంకి చందు, నాయకులు దాగం రాజారాం, దుంపల రంజిత్ మల్లీశ్వరీ, ప్రేంకుమార్ పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ విజేత అదర్స్ గ్రూప్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో ఏరియా స్థాయి వార్షిక క్రీడలు జరుగుతుండగా, గురువారం బాస్కెట్ బాల్‌పోటీలు జరిగాయి. మొదటి మ్యాచ్ ఆర్కే 7 గ్రూప్‌కు, ఆర్కే 6 గ్రూప్‌కు మధ్య జరగ్గా ఆర్కే 7గ్రూప్ గెలిచింది. రెండో మ్యాచ్ అదర్స్ డిపార్టుమెంట్స్ వర్సెస్ ఎస్సార్పీ గ్రూప్ మధ్య జరగ్గా అదర్స్ గ్రూపు గెలిచింది. దీంతో ఫైనల్ మ్యా చ్ అదర్స్ గ్రూప్‌కు, ఆర్కే 7 గ్రూప్‌కు మధ్య జరగ్గా అదర్స్ గ్రూప్ విజయం సాధించి విన్నర్‌గా, ఆర్కే 7 గ్రూప్ రన్నర్‌గా నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో స్పో ర్ట్స్ కార్యదర్శి పాల్‌సృజన్, సూపర్‌వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ నర్సయ్య, క్రీడాకారులు తోట సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'గొడవ చేయాలనే ఫ్లెక్సీలు అడ్డుకట్టారు'



మాట్లాడుతున్న సింగిల్ విండో డైరెక్టర్ మధు

మంచిర్యాలటౌన్: వినాయక నిమజ్జనం రోజున కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీకి అడ్డుగా కావాలనే మాజీ కౌన్సిలర్ బేర సత్యనారాయణ బీఆర్‌ఎస్ పార్టీ తరుపున నిమజ్జన శుభాకాంక్షల ఫ్లెక్సీని పెట్టారని, అల్లర్లను సృష్టించాలనే ఉద్దేశంతోనే ఫ్లెక్సీని అడ్డుగా కట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మధు, తాళ్ల సంపత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నస్పూర్‌లో ఎన్నడూ లేనివిధంగా హిందూ ఉత్సవ సమితి వారి కోరిక మేరకు మంచిర్యాల ఎమ్మెల్యే వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించారన్నారు. కేవలం అల్లర్లను సృష్టించి, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రశాంతంగా చేపట్టిన నిమజ్జనంతో, ఓర్వలేకనే బీఆర్‌ఎస్ పార్టీ కావాలనే గొడవ సృష్టించాలని ప్రయత్నించిందన్నారు. బేర సత్యనారాయణ, ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీకి అడ్డుగా బీఆర్‌ఎస్ ఫ్లెక్సీ పెట్టినా, తాము సంయమనం పాటించి ఊరుకున్నామన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అల్లర్లను సృష్టించి, కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందలు వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రావుల అనిల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, బ్లాక్ అధ్యక్షురాలు బోయిని పద్మ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వసుంధర పాల్గొన్నారు.

ధర్నా విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు

మంచిర్యాలటౌన్: విశ్రాంత బొగ్గు పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోల్ ఇండియా ఆల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తా కోల్ ఇండియా కార్యాలయం ఎదుట ఈ నెల 15న చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని సభ్యులు కోరారు. జిల్లా కేంద్రంలోని డేకేర్ సెంటర్‌లో గురువారం పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, సలహాదారులు మహేందర్‌రావు, పోశయ్య, గౌతమ్, శంకరయ్య, పట్నం సత్తయ్య పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం కోసం ఆందోళన



ఆందోళన చేస్తున్న మహిళలు

తాండూర్: మండలంలోని బోయపల్లి హనుమాన్ కాలనీలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మహిళలు ఆందోళనకు దిగారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని గురువారం ఆందోళన చేపట్టారు. దీంతో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ నిధులు లేవని, సొంత ఖర్చులతో మోటారు బాగు చేయించుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో మహిళలంతా ఆగ్రహం వ్యక్తం చేస్తూ జాతీయ రహదారిపై ఆందోళన చేసేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్ రౌతు వెంకటేష్, స్థానిక నాయకులు మహిళలతో మాట్లాడారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

'తప్పుడు కేసులను తిరిగి తెరుస్తాం'



మాట్లాడుతున్న నడిపెల్లి విజిత్‌రావు

శ్రీరాంపూర్: మంచిర్యాల నియోజకవర్గంలో పోలీసులు నమోదు చేస్తున్న తప్పుడు కేసులను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఓపెన్ చేయిస్తామని, అక్రమంగా కేసులు పెట్టిన వారితో పాటు దానికి సహకరించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు ఉంటాయని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నడిపెల్లి విజిత్‌రావు తెలిపారు. నస్పూర్ కాలనీలోని శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీసీ కార్నర్ వద్ద జరిగిన ఫ్లెక్సీ వివాదంలో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన తమ పార్టీ నాయకుడు కాటంరాజు, తదితరులను పోలీస్‌స్టేషన్ ముందే, పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారి ఫిర్యాదుతో తమ వారిపై అక్రమంగా కేసులు పెట్టారని, అదేదాడిలో గాయపడ్డ తమ పార్టీ దళిత నాయకుడు కాటం రాజు ఫిర్యాదు చేసినా కూడా కేసులు పెట్టలేదని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాను ఎక్కడా గూండాయిజం చేయలేదని, గంజాయిని పెంచి పోషించలేదని దీనిపై తాను గుడిలో ప్రమాణం చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కూడా రావాలని సవాల్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్‌కుమార్, నాయకులు వంగ తిరుపతి, కాటం రాజు, పానుగంటి సత్తయ్య, సురేష్ గౌడ్, జనార్దన్, హైమద్, రఫీక్ ఖాన్, మేడం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే తెలంగాణ సాయుధ పోరాటం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్



జెండా ఆవిష్కరిస్తున్న కలవేన శంకర్

పాతమంచిర్యాల/శ్రీరాంపూర్: కమ్యూనిస్టులతోనే తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ తెలిపారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ నెల 11 నుండి 17వరకు జరుగుతున్న ఈ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. శ్రీరాంపూర్‌లోని కటిక దుకాణాల సెంటర్ నుంచి శ్రీరాంపూర్ బస్టాండ్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హిమ్మత్ నగర్, తదితర కార్మికవాడల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు పోలు, రాజేశ్వర్‌రావు, దేవి పోచన్న, సత్యనారాయణ, రవీందర్ రామన్న, మొండి, గోపి, సంతోష్, యూనియన్ నాయకులు షేక్ బాజీ సైదా, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

- **సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు**

భీమారం/జైపూర్: రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని భీమారం, జైపూర్ మండలాల వ్యవసాయ శాఖల అధికారులు సుధాకర్, మార్క్‌గ్లాస్టన్ తెలిపారు. భీమారం మండలానికి మొత్తం 129యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. భీమారంలో ఆసక్తి గల రైతులు ఈ నెల 12లోపు, జైపూర్‌లో ఈ నెల 15వ తేదీ వరకు సంబంధిత ఏఈవోలకు దరఖాస్తులు అందించాలని కోరారు. ఆధార్‌కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్‌పాసు పుస్తకాల జిరాక్స్‌తో పాటు పాస్‌ఫొటో వెంట తెచ్చుకోవాలన్నారు.

- **జాబ్‌మేళా**

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. హెటిరో సంస్థలో జూనియర్ ఆఫీసర్, జూనియర్ కెమిస్టు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వంద పోస్టులకుగాను 51మంది అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరయ్యారని, 20మందిని ఉద్యోగాల కోసం ఎంపిక చేసినట్లు హెటిరో సంస్థ హెచ్ఆర్ మేనేజర్ విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ సిబ్బంది, మిమ్స్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

- **పీజీలో ప్రవేశానికి 15వరకు గడువు**

బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రవేశం పొందడానికి ఈ నెల 15వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లిష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులు ఉన్నాయని వీటిలో చేరడానికి తుది గడువులోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. 2025–26సంవత్సరంలో పీజీలో ప్రవేశానికిగాను టీజీసీపీ గెట్–2025రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు అనుత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

- **14న వైద్య శిబిరం**

పాతమంచిర్యాల: లయన్స్ క్లబ్ మంచిర్యాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 14న ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్‌సిటీ సమీపంలోని మంచిర్యాల క్లబ్‌లో ఉచిత మెగా మల్టిస్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి తెలిపారు. వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను గురువారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్ పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

కార్మిక సమస్యలు పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్న బీఎంఎస్ నాయకులు

మందమర్రిరూరల్: సింగరేణిలో కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏరియాలోని జీఎం ఆఫీస్ వద్ద బీఎంఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటు జీఎం విజయప్రసాద్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బీఎంఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చాలి

మందమర్రిరూరల్: సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో సీఐటీయూ ఆధ్వర్యంలో గనులు, డిపార్టమెంట్లపై కార్మికుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి బ్యాలట్ బాక్స్‌లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది.

లాభాల వాటా కోసం హెడ్ ఆఫీస్ ముట్టడి



ధర్నా చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు

శ్రీరాంపూర్: కంపెనీ లాభాల్లో తమకు 15శాతం వాటా సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో గురువారం కాంట్రాక్ట్ కార్మికులు కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడించారు. కార్యాలయం ప్రధాన గేటు ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ధర్నాలో ఆ యూనియన్ రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం, ప్రధాన కా ర్యదర్శి వెంకన్న, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ ండీ రాశుద్ది, నాయకులు సంజీవ్, మల్లికార్జున్, న గేష్, యాదగిరి, కృష్ణవేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

మందమర్రిరూరల్: ఏరియాలో సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా సహకరించాలని సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు(పీపీ) అన్నారు. గురువారం ఏరియాలోని జీఎం చాంబర్‌లో జీఎం, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్య సాధన కోసం పలు సూచనలు చేశారు. కేకే ఓసీని సందర్శించి ప్రాంభానికి సిద్ధంగా ఉన్న పీఓబీ ప్లాంటు పనుల వివరాలు తెలుసుకున్నారు. ఎస్వో టుజీఎం విజయప్రసాద్, కేకే ఓసీ పీఓ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, గని మేనేజర్ రామరాజు సీనియర్ అధికారులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

శ్రీరాంపూర్: పర్యావరణాన్ని కాపాడాలని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ అడ్వైజర్, సైంటిస్ట్ తరుణ్‌కుమార్ తెలిపారు. శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, సింగరేణి ఎన్విరాన్మెంట్ జీఎం సైదులుతో కలిసి గురువారం ఆయ న ఏరియాలోని ఆర్కే 5, ఆర్కే 8 గనులను సందర్శించి అక్కడ పర్యావరణ అనుమతులు, నిబంధనలు పాటిస్తున్నారా అని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం నస్పూర్ కాలనీలోని సీవేజ్ ట్రీట్‌ప్లాంట్, వర్క్‌షాప్, బలరాం వనంను సందర్శించారు. వనంలో మొక్కలు నాటారు. సింగరేణి చేస్తున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను అభినందించారు. కార్యక్రమంలో ఏరియా ఎస్‌ఓటు జీ ఎం సత్యనారాయణ, ఏజెంట్ కుర్మా రాజేందర్, శ్రీధర్, డీజీఎంలు ఆనంద్ కుమార్, రవీందర్, హరినారాయణ, గని మేనేజర్లు తిరుపతి, సుధీర్ కుమార్, ఎన్విరాన్మెంట్ అధికారులు శ్రీనివాస్, హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు

భీమారం: మండలంలోని గ్రామాల్లో రెవెన్యూ విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం నలుగురు గ్రామ పరిపాలన అధికారులు(జీపీవోల)ను కేటాయించనట్లు తహసీల్దార్ సదానందం గురువారం 'సాక్షి'కి తెలిపారు. మండలంలోని 12రెవెన్యూ గ్రామాలకు నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో సాగె ఓంకార్ భీమారం క్లస్టర్, ఆనె సత్యనారాయణ రావు దాంపూర్ క్లస్టర్ (దాంపూర్, రెడ్డిపల్లి, వెల్లపల్లి), ఎం వెంకటరావు మద్దికల్ క్లస్టర్ (మద్దికల్, కొత్తపల్లి, అంకుసాపూర్, పోలంపల్లి), భూర్గుపల్లి క్లస్టర్ (భూర్గుపల్లి, నర్సింగాపూర్, పోతన్‌పల్లి, ఆర్కెపల్లి)లను కేటాయించినట్లు తెలిపారు.

మందమర్రిరూరల్: నూతనంగా 10మంది గ్రామ పాలన అధికారులు గురువారం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు జాయినింగ్ రిపోర్ట్ అందించి విధుల్లో చేరారు. మండలంలో 12క్లస్టర్లు ఉండగా పది గ్రామ పంచాయతీలు ఉన్నాయి.